తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT

## రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి మృతి



ట్యాంకర్ అతివేగం వల్లే ప్రమాదం.
శంకర్ పల్లి గణేష్ నగర్ కి చెందిన అశోక్ మృతి.
శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో గణేష్ నగర్ కి చెందిన అశోక్ పని నిమిత్తం శంకర్పల్లి నుంచి పటాన్చెరు తన ద్విచక్ర వాహనంపై వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తుండగా భానుర్ నందిగామ మధ్యలో ట్యాంకర్ అతివేగంగా వచ్చి బండిని ఢీ కొట్టి రోడ్డుపై పడిపోయిన అశోక్ పైనుంచి వెళ్ళగా అశోకడికక్కడే మృతి చెందాడు కుమారుడు రెండు కాళ్లు విరిగి దగ్గరలో గల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు అశోక్ కి భార్య కూతురు కుమారుడు ఉన్నారు ఈ ప్రమాదం ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగినట్టు స్థానికులు చెప్తున్నారు.

సంపుటి 1 సంచిక :159 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ ఆదివారం 12-01-2025 వెల: 5/రూ.

# పల్లెల్లో ముందే వచ్చిన సంక్రాంతి

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్






**ఏలూరు ప్రతినిధి, జనవరి 11 (డైలీ రిపోర్ట్):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పల్లెల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం గుండుగొలనులో రూ.25 లక్షలు, భీమడోలులో రూ.90 లక్షలు నరేగా నిధులతో చేపట్టిన సిమెంటు రహదారులు, వడ్డిగూడెంలో రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తరువాత మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సౌజన్యంతో ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఎమ్మెల్యే ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్దే ధ్యేయంగా పెద్ద ఎత్తున పథకాల అమలు చేస్తుందని, దీనిలో భాగంగా గోకులం పథకంలో భాగంగా పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించారని ఎంపీ పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని రహదారులు సిమెంట్ రోడ్లుగా నూతన శోభను సంతరించుకుంటూ ఉన్నాయని ఎంపీ తెలిపారు. అలాగే గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధికినోచని ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి కూడా రూ.97 కోట్లతో వేగవంతంగా జరుగుతుందని అన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రసంగించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండలం లో ఎమ్మెల్యే పర్యటన విజయవంతంకు ధన్యవాదాలు

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి.



**అనంతగిరి, జనవరి11 (డైలీ రిపోర్ట్):**

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మండల పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మండల పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. అనంతగిరి మండలం ఏర్పడిన నాటి నుంచి ఇన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మండలం పై ప్రత్యేక శ్రద్ధను చూపి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.మంత్రి,ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందజేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని మండలంలో జరుగుతున్న అభివృద్ధి దానికి నిదర్శమని ఆయన అన్నారు.

# నేతన్నల పక్షపాతి సీఎం రేవంత్

## రూ . 168 కోట్లతో చేనేతలకు సంక్రాంతి కానుక చేనేత అభయ హస్తం ..
## మారనున్న కార్మికుల బతుకులు ..
## టీపీసీసీ చేనేత విభాగం ఛైర్మెన్ గూడూరి శ్రీనివాస్
## _సిద్ధిపేటలో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం



**సిద్ధిపేట, (డైలీ రిపోర్ట్ ) , జనవరి 11 :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేతల పక్షపాతి అని టీపీసీసీ చేనేత విభాగం ఛైర్మెన్ గూడూరి శ్రీనివాస్ చెప్పారు. నేతన్నలకు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించుందన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన " చేనేత అభయ హస్తం" పథకంతో కార్మికుల బతుకులు మారతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం నాడు సిద్ధిపేటలో చేనేత సహకార సంఘం ఆద్వర్యంలో పద్మశాలీలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాకాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో చేనేత కార్మికులు ఇబ్బందులు పడకూడదన్న ఏకైక లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రూ. 168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో " నేతన్న పొదుపు" నిధికి రూ. 115 కోట్లు , " నేతన్న భద్రత" కు రూ . 44 కోట్లు కేటాయించినట్లు గుడూరి వివరించారు. రాష్ట్రంలోని చేనేత , మరమగ్గాల కార్మికుల సంక్షేమానికి ఈ పథకం భరోసా కలిపిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చేనేత రంగానికి రూ. 874 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని శ్రీనివాస్ వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రావల్సిన రూ. 465 కోట్ల బకాయిలను కూడా చెల్లించినట్లు ఆయన తెలిపారు. కార్మికులకు నిరంతరం పని కల్పించాలన్న ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు , కార్పొరేషన్లు , సొసైటీలు , వాటికి కావలసిన వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. త్వరలోనే రేవంత్ సర్కార్ ఇందిరా మహిళా శక్తి చీరల పథకాన్ని ప్రారంభించనున్నట్లు గూడూరి శ్రీనివాస్ చెప్పారు. రాష్ట్రంలో అభయ హస్తం పథకాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి , చేనేత , జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT
ఆదివారం 12-01-2024

# కొండకల్ తండా గిరిజన రైతుల నిరాహార దీక్ష: భూముల కబ్జా, అక్రమాలపై పోరాటం



### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ , స్థానిక తహసీల్దార్ హయాం లో భూ కుంభకోణం
### 2000 కోట్ల కుంభకోణం, అవినీతి కి పాల్పడిన దొంగ దొరలు

**శంకర్పల్లి, జనవరి 11:(డైలీ రిపోర్ట్):**
శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ తండా గ్రామం గిరిజనులు, వారి పూర్వీకుల భూములను ఆక్రమించి, అన్యాయంగా కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ ఘటన నందు, గిరిజనులు గత ఏడు తరాలుగా పంటలు పండించి, జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, అపర్ణ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎస్.ఎస్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, గ్రీన్ మార్క్ కళ్యాణ్ రెడ్డి, అరబిందో ఫార్మా నిత్య నంద రెడ్డి కలిసి 80 ఎకరాల భూమిని అతి చురుకుగా కబ్జా చేసినట్లు తెలుస్తోంది.గిరిజనులు ఈ భూములపై తమ హక్కులను నిలబెట్టుకోవడానికి పోరాటం చేస్తూ, దాడులకు, గుండాల దాడులకు గురవుతున్నట్లు తెలిపారు.భూములు ఆపత్తిలో ఉన్నప్పటికీ, గిరిజనుల తరఫున పోరాటం చేయడానికి రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, జిల్లా ఎస్టీ గిరిజన అధ్యక్షుడు, జిల్లా సీపీఐ పార్టీ అధ్యక్షులు పాల్గొని ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## గిరిజనుల భూముల కబ్జా సిగ్గు చేటు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అటవీ ప్రాంతంలో జీవన విధానాన్ని కొనసాగిస్తున్న గిరిజన రైతుల భూములను కొందరు భూబకాసురులు కబ్జా చేసుకోవడం సిగ్గు చేటు" అని నిరసన వ్యక్తం చేశారు. ఈ అక్రమం సంగీతించే అధికారులు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, పటాన్చెరు మండల తహశీల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్లపై తీవ్ర విమర్శలు కూడా చేశారు.అందరినీ ఆక్రమణకు గురిచేస్తున్న విక్రమ్ రెడ్డి,ఇది మాత్రమే కాదు, 1985 లో తలారి ఎల్లయ్య (లేట్) కు కర్మఖండ చేసిన సుభద్ర బాయి దేశ్ముఖ్ అత్త వెంకటమ్మ యొక్క భూములు కూడా కబ్జా అయ్యాయి. 115 సర్వే నెంబర్లో ఉన్న 2 ఎకరాల భూమిని ఉచితంగా గిరిజన కుటుంబానికి ఇచ్చినా, విజయవంతంగా విక్రమ్ రెడ్డి అదే భూమిని బలవంతంగా ఆక్రమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో,జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,శంకర్ నాయక్, రవి నాయక్, గిరిజన సంఘాలు , గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



**శంకర్పల్లి, జనవరి 11:(డైలీ రిపోర్ట్):**

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి భీమ్ భరత్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి భీమ్ భరత్ శనివారం మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గ, మండలాల కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు, ముఖ్య నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లకు, కార్యకర్తలకు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన శుభ సందర్భముగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# చైనా మాంజా వాడొద్దని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచన

**శంకర్పల్లి, జనవరి 11:(డైలీ రిపోర్ట్):**



శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో చైనా మాంజా వాడొద్దని కమిషనర్ శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో 13వ తేదీ ఉదయం యూత్ ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తున్న కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. కొందరు చైనా మాంజా వాడటంతో గత ఏడాది పలువురికి మెడకు చుట్టుకొని గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. మన సంతోషం కోసం మరొకరి జీవితంలో విషాదం నింపవద్దన్నారు. పతంగులు ఎగురవేసేందుకు చైనా మాంజా వాడొద్దని సూచించారు.